రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# మంత్రి హరీష్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

**కొడంగల్, జూలై 28ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దుద్యాల్, కోస్గి మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని మంత్రి హరీష్‌రావు నివాసంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు పార్టీ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో భారీగా చేరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కోస్గికి చెందిన బెస్త సురేష్, చెరువు సురేష్, రఘువేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలు, వైఎస్ఆర్‌టీపీ కోస్గి మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ. నిసార్, వంశీ చర్చ్ ఫాదర్, కొడంగల్ టౌన్ తుప్పుడు శ్రీనివాస్ తదితరులున్నారు. ఈ సందర్భంగా నారాయణపేట్ జిల్లా గ్రంధాలయ సంస్థ చెర్మేన్ శా ్యసం రామకృష్ణ, మేకల రాజేష్, హన్మంత్‌రెడ్డి, వంచర్ల గోపాల్ తదితరులున్నారు.

## ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

సెప్టెంబర్ 5న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 2023 సంవత్సరానికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రేణుకాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, రెసిడెన్సియల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత మండల విద్యాధికారులు ఆగస్టు 3 సాయంత్రం 5 గంటలలోపు ఆయా మండలాల ప్రతిపాదనలు జిల్లా విద్యాధికారి కార్యాలయానికి పంపాలని సూచించారు. ఒరిజినల్ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీ జతచేయాలని ఆమె సూచించారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లాలోని విద్యార్థులు వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేసిన వారికి ఇచ్చే ప్రధానమంత్రి జాతీయ బాల పురస్కార్ అవార్డు -2024కు గాను ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింది 6 విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన వారు అర్హులు అందులో ఒకటి క్రీడలు సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ , పర్యావరణ ఆర్ట్స్, కల్చర్, ఆవిష్కరణలు, పై రంగాల్లో విశేష కృషి చేసిన విద్యార్థులు, అర్హతా మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు వెబ్‌సైట్‌లో దరఖాసునత చేసుకోవాలని విద్యార్థులు వయస్సు 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు వారు అర్హులు దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది ఆగస్టు 31 విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

# ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రతినిధులు సహకరించాలి

## -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించెందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, వికారాబాద్, తాండూరు ఆర్డీవోలు విజయ కుమారి, శ్రీనివాసరావులతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో కలిసి పని చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఫారం 6,7,8 ద్వారా ఓటరు నమోదు, డిలేషన్స్, కరెక్షన్స్ చేసుకోవచ్చన్నారు. అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు సెప్టెంబర్ 19వరకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారని, ఓటరుగా నమోదుకు ఇదే చివరి అవకాశం అని కలెక్టర్ అన్నారు. సమ్మర్ రివిజన్‌లో భాగంగా ఆగస్టు 21న డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ ఉంటుందని , అక్టోబర్ 4న తుది ఓటర్ జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 21 వేల మంది ఓటర్లను నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో 28 పోలింగ్ కేంద్రాలలో లోకేషన్ మార్పు 134 పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే వివిధ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను సోమవారం సాయంత్రం వరకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో నాలుగు మొబైల్ వాహనాల ద్వారా ఈవిఎం యంత్రాలపై అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లకు అవగాహనం కల్పించడం జరుగుతుందన్నారు. ఇట్టి వాహనాలు ఆగస్టు 30వరకు తిరుగుతాయని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో నిర్వహించు సమావేశాలకు రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులు హాజరయ్యే విధంగా నాయకులు సహకరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి రదీందర్ దత్తు, కాంగ్రెస్ , బిజెపి , బిఆర్ఎస్ వైఎస్సార్ సిపి, బిఎస్పీ సిపిఎం సమాజ్ వది పార్వర్డ్ బ్లాక్ రాజకీయా పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నిండిన శామీర్‌పేట పెద్ద చెరువు

## -అలుగులు వెళ్లుతూ నీరు పరవళ్లు తొక్కుతున్న వైనం
## -పెద్దచెరువు వద్ద ప్రత్యేక పూజలు
## -నిండిన సంతోషంతో పెద్ద ఎత్తున చేరుకున్న జనాలు

**శామీర్‌పేట, జూలై 28, ప్రభాతవార్త**

గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలు, అతి భారీ వర్షాలతో ఎట్టకేలకు శామీర్‌పేట పెద్ద చెరువు నిండి (నీరు) అలుగులు పారుతూ పరవళ్లు తొక్కుతుంది. అయితే ఈ నెల 27న వార్తలో "నిండుకుండలా మారుతున్న శామీర్‌పేట పెద్ద చెరువు" అనే శీర్షిక వెలువడిన సంగతి తెలిసిందే. ఈ పెద్ద చెరువు 33అడుగుల పరిమాణం నిండటానికి ఉన్న సంగతి విధితమే. ఇటీవల వర్షాలు రాక ముందు ఈ చెరువులో 18అడుగుల నీరు ఉండటం, వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో మరో 15అడుగుల కొత్త నీరు వర్షాలతో చేరి ఎట్టకేలకు శామీర్‌పేట పెద్ద చెరువు నిండి నీరు అలుగులు వెళ్లుతున్నాయి. ఇక శామీర్‌పేట పెద్ద చెరువు శుక్రవారం ఉదయం నిండి అలుగులు వెళుతున్న సంగతి తెలుసుకున్న శామీర్‌పేట గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడ భారీ ఎత్తున పెద్ద చెరువుకు చేరుకుని వీక్షించటం జరిగింది. అయితే ఈ పెద్ద చెరువు నిండి అలుగులు వెళుతుండటంతో శామీర్‌పేట గ్రామ పెద్దలు గ్రామం నుంచి ఊరేగింపుగ జలకుండతో వెళ్లి పెద్ద చెరువు అలుగుల వద్ద గంగమాతకు, అదే విధంగ శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దీనిలో శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం. అనితలాలయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి. సుదర్శన్, గ్రామ ఎంపిటిసి డప్పు సాయిబాబు, గ్రామ ఉపసర్పంచు ఎన్. రమేశ్, పలువురు వార్డుసభ్యులు, కోఆప్షన్‌సభ్యులు, శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి వంగ వెంకట్‌రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, కమిటీ పాలక వర్గం, సభ్యులు, రైతులు, శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఐలయ్యయాదవ్, బిఆర్ఎస్ నాయకులు దాసరి బాబు, ఎం. లాలయ్య, ఎండి అఫ్జల్ ఖాన్, డి. శ్రీకాంత్‌గౌడ్, వంగ నర్సింహ్మారెడ్డి, మేడి రవి, మేడి భాస్కర్, డి. శ్రీకాంత్‌గౌడ్, డి. నవీన్, బుర్క వెంకటేశ, పవన్, బాల్‌రాం, డేవిడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై. శంకర్‌గౌడ్, జిల్లా నాయకులు ఎం. మహేందర్‌యాదవ్, బిజెపి, బిజెవైఎం నాయకులు డి. పవన్‌గౌడ్, బి. శివ, సాయిగౌడ్, గ్రామానికి చెందిన గ్రామపెద్దలు, రైతులు పలువురు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అయితే శామీర్‌పేట పెద్ద చెరువు గత ఏడాది కూడ భారీ వర్షాలతో నిండిన సంగతి తెలిసిందే. ఈ సారి కూడ వర్షాకాలంలో అతి భారీ వర్షాలు కురిసి పెద్ద చెరువు నిండటంతో రైతులంత సంతోషంలో ఉన్నారు. ఇక శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో వ్యవసాయ సాగుకు కొదవ ఉండదని పంటలు పుష్కలంగ పండటానికి వరుణదేవుడు కరుణించారని పలువురు రైతులు పేర్కొంటున్నారు. శామీర్‌పేట పెద్ద చెరువుకు విహారయాత్రీకుల రాక కూడ పెరుగుతుంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి, వివిధ గ్రామాల నుంచి, రాజీవ్‌రహదారిన రాకపోకలు నిర్వహించే వారు కూడ శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో చూడటానికి పెద్ద ఎత్తున ప్రజలు చేరుకుంటున్నారు. శామీర్‌పేట పెద్ద చెరువు నిండి అలుగులు వెళుతున్నందున ఎలాంటి ప్రమాదాలు జరగకుండ ముందస్తుగ ప్రజలు అప్రమత్తంగ ఉండటానికి శామీర్‌పేట సిఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో చెరువు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు జరిగింది.



శామీర్‌పేట పెద్ద చెరువు భారీ వర్షాలతో నిండి అలుగులు పారుతున్న దృశ్యం



శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో చెరువులో గంగమాతకు పూజలు చేసిన మండల జడ్పీటిసి ఎం. అనితలాలయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి. సుదర్శన్, పలువురు ప్రజాప్రతినిధులు, చెరువుకమిటీ వారు, నాయకులు, రైతులు

# సభ మర్యాదలు గౌరవించాలి

## -ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

**కడ్తాల్, జులై 28 ప్రభాతవార్త :**

నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీటిసి దశరథ్ నాయక్ సభా దృష్టికి తెచ్చారు. శుక్రవారం ఎంపిపి కమ్లిమొత్యనాయక్ అధ్యక్షతన కడ్తాల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన వెంటనే ఎంపిపి కర్కల్‌పహాడ్ ఎంపిటిసి లచ్చిరాంనాయక్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే జోక్యంతో సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ముఖ్యంగా నూతన మండల కేంద్రంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలోసర్వే నంబర్ 260లోభూ సస్యలు అధికంగా ఉన్నాయని జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, ఎంపిటిసిలు సభా దృష్టికి తెచ్చారు. ఈ సమస్యపై పూర్తి వివరాలు అందజేయాలని ఎమ్మెల్యే ఇంఛార్జి తహసిల్దార్‌ను ఆదేశించారు. అనంతరం కొనసాగిన సమావేశంలో మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి సిబ్బంది, పశుసంవర్ధకశాఖ సిబ్బంది నియమించుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అల్పాహారం రాగిజావాను ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మక్తమాదారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని ఎంపిటిసి మంజుల పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని కో ఆప్షన్ సభ్యులు సభాదృష్టికి తేవడంతో ఎంఈఓ స్పందించారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపిపి ఆనంద్, రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, ఎంపిడిఓ రామకృష్ణ, ఉప తహసిల్దార్ వినోద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదు: సిఐటియు



కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్

**యాచారం, జూలై 28 ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారం గత 23 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్ పేర్కొన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె సందర్భంగా మండల పరిధిలోని చింతుల గ్రామపంచాయితీ కార్యదర్శి లత కార్మికులను బెదిరింపులకు గురి చేసి బలవంతంగా వారితో పనులు చేయించడం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే కార్యదర్శి లత కార్మికులను వేధించడం సరైంది కాదన్నారు. పంచాయితీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి జీవో 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. కార్మికులను బెదిరించి వారితో పనులు చేయించడం కార్యదర్శి లతకు సరైంది కాదన్నారు. కార్మికులను బెదిరింపులకు గురి చేస్తే మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జంగయ్య, సిపిఎం శాఖ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్లు నరేందర్, కృష్ణ, రవి, శరణం లాలయ్య, రవి, గ్రామపంచాయితీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పాతకొడంగల్‌లో కూలిన ఇల్లు

**కొడంగల్, జూలై 28ప్రభాతవార్త**

గత 5 రోజులుగా కురిసిన అకాల వర్షానికి మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్‌లో ఓ ఇల్లు నేలకూలింది. బాధితుడి కథనం మేరకు గ్రామానికి చెందిన మామిళ్ళ మొగులయ్యకు చెందిన ఇల్లు అకాల వర్షానికి గురువారం రాత్రి నేలకూలిందని వాపోయాడు. అసలే పేదరికంతో జీవనం కొనసాగిస్తున్న తన ఇల్లు నేలకూలడంతో నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



అకాల వర్షానికి కూలిన ఇల్లు

## ప్రభుత్వ భూమిలో బోర్డు తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు



పదవ వార్డులో ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించిన దృశ్యం



గతంలో ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డు (ఫైల్ ఫోటో)

**శంకర్‌పల్లి, జూలై 28 ప్రభాతవార్త:**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో డ్వాక్రా భవనం పక్కన సుమారు వెయ్యి గజాల ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు గతంలో ఏర్పాటు చేసిన బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. ఈ బోర్డును భూ కబ్జాకు పాల్పడుతున్న వారే తొలగించారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సింగాపురం గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజుల కిందటే ఈ భూమిలో బోర్డు ఏర్పాటు చేశారు. ఎవరైనా భూ కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇది ప్రభుత్వానికి చెందిన భూమి అని స్పష్టం చేస్తూ ఆ భూమిలో బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఎవరికి తెలియకుండా బోర్డును తొలగించడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇందుకు భూకబ్జాదారులే కారణమై ఉంటారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుంచి ఇక్కడ ఏర్పాటు చేసిన బోర్డు కనిపించడం లేదని తెలిపారు. ఈ మేరకు గ్రామస్తులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ బోర్డు తొలగించిన వారు ఎవరో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలువైన ఈ భూమి కబ్జా పాలు కాకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చెంగిచెర్ల డిపో మేనేజర్‌గా కవిత బాధ్యతలు

**బోడుప్పల్, జులై 28 (ప్రభాతవార్త) :**

ఆర్టీసి చెంగిచెర్ల బస్‌డిపో మేనేజర్‌గా కె. కవిత శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరిం చారు. ఆర్మూరు డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కవిత బదిలీపై చెంగిచెర్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకార్యం కల్పించడా నికి కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా సంస్థ ఆదాయం పెంచడానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సుబ్రమణ్యం డిప్యూటి సూపరింటెండెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెట్ (పర్సనల్) సత్యన్, భూపాల్, సిబ్బంది తదితరులు పల్గొన్నారు.

# కంపుకొడుతున్న డ్రైనేజి

## -భాగ్యనగర్ కాలనీలో ఏరులై పారుతున్న మురికి నీరు
## -ఇండ్ల మధ్యలో నిలుస్తున్న వైనం
## -పట్టించుకొని మున్సిపాలిటీ అధికారులు



భాగ్యనగర్ కాలనీలో డ్రైనేజి లేక ఇండ్ల మధ్యలో నిలిచిన మురుగు నీరు.

**ఇబ్రహీంపట్నం, జులై 28, ప్రభాతవార్త:**

అది నియోజకవర్గ కేంద్రం. అదేకాక పేరొందిన మున్సిపాలిటీ. గతంలో స్వచ్ఛ మున్సిపాలిటీగా కేంద్రం ప్రభుత్వం నుండి అవార్డు తీసుకున్న మున్సిపాలిటీ. అదే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ. ఈ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ ధూరంలో ఉంది. మున్సిపాలిటీలోని ప్రధాన కాలనీగా చెప్పుకునే భాగ్యనగర్ కాలనీలో ఎటు చేసిన మురికి నీరు ప్రవహిస్తూనే ఉంది. కాలనీలోని ఇండ్ల మధ్యలో మురికి నీరు నిలిచి కంపు కొడుతుంది. ఈ కాలనీలో దాదాపు 200ల పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. ఓ పెద్ద ప్రైవేటు పాఠశాల కూడ ఉంది. ఆ పాఠశాలకు వచ్చే విద్యార్థులు, కాలనీ ప్రజలు నిత్యం దుర్వాసన, దోమలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు తోడై కాలనీలో మురికి నీరు భారీగా నిలిచింది. ఈ డ్రైనేజి సమస్యను పట్టించుకునే వారే లేరా అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఇంటి ట్యాక్సులు వసుల్లపై ఉన్న శ్రద్ధ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై లేదా..అని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, మున్సిపాలిటీ పాలక వర్గం పట్టించుకొని డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని కొరుతున్నారు.



# తూంకుంటలో చెరువులను తలపిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పరిసరాలు

## -సందర్శించిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి
## -దేవరయాంజాల్‌లోనూ నీటినిల్వలు ప్రజల ఇబ్బందులు



తూంకుంటలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పరిసరాల్లో వర్షాలతో చెరువులా తలపిస్తున్న వైనం సందర్శించి పరిశీలించిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, మున్సిపాల్టీ పార్టీ అధ్యక్షులు బి. జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు

**శామీర్‌పేట, జూలై 28, ప్రభాతవార్త**

తూంకుంటలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పరిసరాలు భారీ వర్షాలతో చెరువులను తలపిస్తున్నాయని, ఇక వాటిని పంపిణీ చేయకముందే ఈ పరిస్థితి ఉంటే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో పేదలు నివాసాలుగ ఏలా ఉంటారని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఎస్. హరివర్ధన్‌రెడ్డి ప్రభుత్వ తీరును విమర్శించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో తూంకుంటలో నగర వాసుల కోసం జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను, వాటికి వెళ్లె రోడ్లను పరిసరాలను ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరిశీలించారు. దీనికి ముందుగ వర్షాలతో దేవరయాంజాల్, పోతాయిపల్లి, తూంకుంట గ్రామాల్లో ఆయన సందర్శించి నీట మునిగిన కాలనీల రోడ్ల, డ్రైనేజీ పరిస్థితులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించినా పేదలకు పంపిణీ చేయక పోవటం, వర్షాలు కురిసి వాటి ఆ ఇండ్ల పరిసరాలు చెరువులను తలపిస్తున్నాయని, ముందు జాగ్రత్తలు తీసుకోకుండ వాటిని నిర్మించటం వల్లనే ఈ పరిస్థితితులను దాపురిస్తున్నాయని ఆయన విమర్శించారు. వాటి వద్దకు వెళ్లాలన్నా వర్షం నీరు చెరువులుగా మారటం ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తూంకుంటలో దళితులకు, కొందరు బిసిలకు వ్యవసాయం చేసుకోవటానికి భూములను కేటాయించటం జరిగిందని, ఆ భూములను బలవంతంగ వారి వద్ద ప్రభుత్వం లాక్కుందని, డబులబెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు అనుకూలంగ లేకున్నప్పటికీ వీటిని ప్రభుత్వం నిర్మించిందని పొలాల్లో ఆ ఇళ్లను నిర్మించిందని అన్నారు. ఈ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లల్లో స్థానికులకు అవకాశం ఇవ్వాలని, కేవలసం స్థానికులకు 10శాతం ఇస్తామని చెప్పి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. ఆ ఇండ్ల ప్రాంగణంలోకి మురుగునీరు చేరుతుందని, డ్రైనేజీ వ్యవస్థ బాగులేదని, ఆ సముదాయం లోకి మురికి చేరకుండ చర్యలు చేపట్టాలని హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాకనే ఇళ్లులేని స్థానికులకు కేటాయించిన తరువాతనే స్థానికేతరులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి. జైపాల్‌రెడ్డి, అల్వాల్ సొసైటీ మాజీ డైరక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, తూంకుంట కౌన్సిలర్ ఎస్. మధుసూదన్‌రెడ్డి, మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు వి. మురళీగౌడ్, కె. రాము, జి. మోహన్‌రెడ్డి, టి. మురళీగౌడ్, పెండం లక్ష్మీనారాయణ, కొండల్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, టిఆర్ రవీందర్‌గౌడ్, టి. దర్శన్, రాంచందర్‌యాదవ్, దుర్గయ్య, నర్సింహ్మాయాదవ్, సాయిలు, టి. జగన్, నరేశ్, పాల్గొన్నారు.

## పడకల్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గానికి నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి జూలై28,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.శుక్రవారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.పడకల్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా రాజమోని శివనందు, ఉపాధ్యక్షుడిగా నూకం శేఖర్,ప్రధాన కార్యదర్శిగా ఉప్పనమోని యాదయ్య,కోశాధికారిగా నూకం అంజయ్య,కార్యదర్శిగా సాల రాముతో పాటు కమిటీ సభ్యులుగా మరో పది మందిని ఎన్నుకోవడమైంది.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బోల్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ....ప్రతి గ్రామంలో ముదిరాజులు మత్స్య పారిశ్రామిక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామాలలో ఉన్న చెరువులపై ఆ గ్రామానికి చెందిన ముదిరాజులకు పూరినత హక్కు ఉంటుందని అన్నారు.చెరువుల్లో చేపలను వదులుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం సబ్సిడిపై వాహనాలు అందిస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తులు స్వీకరణ



**తలకొండపల్లి జూలై28,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో రైతు బీమా దరఖాస్తు పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజు ,వ్యవసాయ విస్తరణ అధికారి అనిత మాట్లాడుతూ....18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు తప్పకుండా రైతు బీమా దరఖాస్తూ చేసుకోవాలని ఈ అవకాశం ఆగస్టు 5వ తేది వరకు ఉంటుందని పేర్కొన్నారు.

## గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి



**తలకొండపల్లి జూలై28,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు ,గ్రామస్థులు డిమాండ్ చేశారు.గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే దీక్ష శుక్రవారంతో 26వ రోజు చేరుకుంది.ఈ దీక్షలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జోలం వెంకటయ్య,చంద్రశేఖర్ రెడ్డి,శరత్ చంద్ర,రాజేందర్,మండల కృష్ణయ్య,సూపర్ శ్రీనివాస్,ఏదుల రాజు,మచ్చేందర్,జక్కుల మల్లేష్,వెంకటయ్య,శశివర్ధన్ రెడ్డి,నాగరాజులు కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో దామోదర్ ,దేశమని రాములు,చంద్రయ్య,మస్ వెంకటయ్య, కొమ్ము చెన్నయ్య,దుబ్బ చెన్నయ్య,పవన్ వాల్మికి,ఈదమయ్య, నరసింహ,పరమేష్,విజయ్,మహేష్,జంగయ్య,అంజి,ఎల్లోజి,జేఎసి నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు చల్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు దేశమోళ్ల అంజనేయులు


జెఎసి మాజీ చైర్మన్ చల్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వెసి నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు దేశమోళ్ల అంజనేయులు

**చేవెళ్ల, జూలై 28, ప్రభాతవార్త**
రంగారెడ్డి జిల్లా మాజీ జెఎసి చైర్మన్ చల్మారెడ్డి సేవల చిరస్మరణీయమని, ఉద్యమంలో అయన చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు దేశమోళ్ల అంజనేయులు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఆనోగ్యంతో మృతి చేందిన జిల్లా మాజీ జెఎసి చైర్మన్ చల్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు దేశమోళ్ల అంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ సాధించినంత వరకు నిర్విరామంగా కృషి చేశారన్నారు.జిల్లాలో తెలంగాణ ఉద్యమంకు ఊపిరిపోసిన ఘనత ఆయనకు మాత్రమే దక్కిందన్నారు. తెలంగాణ సమాజం గోప్ప ఉద్యమకారున్ని కోల్పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా సోషల్ మిడియా కార్యదర్శి బేగరి రాజు, దప్పు చందు, ఎండి.ఖలీల్, పాండు, కర్కెమల్లేష్, వెంకటేష్, రవీందర్, జనార్ధన్, వినోద్‌కుమార్, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, అరుణ్‌కుమార్,డి.క్రిష్ణా, బాల్‌రాజ్, శ్రీకాంత్‌రెడ్డి,అంజనేయులు, కళాకారులు శివ, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలి: సిపిఐ

**శంకర్‌పల్లి, జూలై 28 ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో కొనసాగిన హింసాత్మక సంఘటలకు బాధ్యుడిగా గుర్తించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తక్షణమే సిఎం పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మణిపూర్ సంఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి సుధీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ కె.రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక, మైనార్టీలపైన దాడులు జరుగుతున్నాయని అన్నారు. మణిపూర్ హింసాత్మక సంఘటనలు ఒక మాయని మచ్చ అని అన్నారు. భరత మాత తలదించుకునే సమయం ఆసన్నమైందని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా మారణహోమం జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా విఫలమయ్యాయని విమర్శించారు. హింసకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ఎండి మొయినుద్దీన్, చేవెళ్ల మండల సిపిఐ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, మహిళా సంఘం నాయకురాలు అమృత, మంజుల, వినోద, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు ఇళ్లుకూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

-నలుగురికి పది వేయిల రూపాయల చోప్పున ఆర్థిక సహాయం
-కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం


తంగడ్‌పల్లిలో వర్షాలకు కూలీపోయిన ఇండ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం

**చేవెళ్ల, జూలై 28, ప్రభాతవార్త**
ఇటివల కురిసిన భారి వర్షాలకు ఇళ్లకూలిపోయిన భాదితులను ప్రభుత్వ ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల మండలం దామరిగిద్ద,తంగడ్‌పల్లి గ్రామాలల్లో వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు.కూలీ పోయిన నాలుగు ఇళ్లను పరీళించిన నలుగురికి పది వేయిల రూపాయల చోప్పున ఆర్థిక సహయం అందజేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో వర్షాలకు ఇండ్లు కూలీపోయిన వెంటనే సంబందిత తహసీల్దార్, ఆర్ఐ, విఆర్ఏలతో నష్టపరిహారంను అందించేదన్నారు.భాదితుల వద్దకు అధికారులు వచ్చిన నగదును అందించేవారన్నారు. తెలంగాణ ప్రభుత్వ హాయంలో ఇండ్లు కూలిపోయిన,చనిపోయిన పట్టించుకునే నాదుడేలేదన్నారు. ఇండ్లు కూలీపోయిన బాదితులను ప్రభుత్వం అదుకోవాలని, వెంటనే డబుల్ బెడ్ రూం ఇంళ్లను మంజూరు చేయాలన్నారు. బాధితులకు ఐదు లక్షల రూపాయలను ఇంళ్ల కట్లుకునేందుకు మంజూరు చేయాలన్నారు. మూడు లక్షల రూపాయలను ఇళ్ల జాగ ఉన్న బాధితులకు మంజూరు చేయాలన్నారు. ఇండ్లు కూలీ ఎపోయి దినవస్థలో ఉన్న భాధితులను అదుకోవాల్సి న ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం విచిత్రంగా ఉందన్నారు.వర్షాలకు దెబ్బతిన్న భాదితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల ఎంపిటిసి గుండాల రాములు, దామరిగిద్ద మాజీ సర్పంచ్ మదుసూదన్‌గుప్తా,చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, నియోజవర్గ యూత్ కార్యదర్శి సుశాంత్, సోషల్ మిడియా కన్వీనర్ మాణిక్యం, బిసి సెల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్,చేవెళ్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు హరిశ్వర్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,వార్డు మెంబర్‌లు మలారెడ్డి, న్యాలట మాజీ సర్పంచ్ బాలయ్య,చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాండు,సత్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ హనీఫ్, మిర్జాగూడ జనార్ధర్, దామరిగిద్ద సంజీవ, తంగడ్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్, మాణిక్యం, నయిముద్దీన్ తదితరులు పాల్గోన్నారు.

# మా నివాసాలకు దారి ఇప్పించండి

- రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడికి బాధితులు వినతి


దారి కోసం వినతి పత్రం అందజేస్తున్న బాధితులు.

**షాద్‌నగర్, జూలై 28, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ పట్టణంలోని 22 వార్డులో రైల్వే స్టేషన్ ప్రహారీ గోడ వద్ద ఉన్న ఇండ్ల యాజమానులు తమ నివాసాలకు కనీసం అంబులెన్స్ వెళ్లే విధంగానైనా దారి వదలాలే చూడాలని రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు చంద్రశేఖర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక నాయకుడు, బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు నడికూడ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, ఇండ్ల యాజమానులు అందరు కలిసి సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యుడు చంద్రశేఖర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేసి రైల్వే అధికారులకు తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం అయ్యేలా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు నడికూడ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ... స్థానిక రైల్వేస్టేషన్ కు రైల్వే శాఖ నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మిస్తుండటంతో సమీపంలో కాలనీలో నివాసం ఉంటున్న సుమారు 40 మంది ఇండ్లకు రహదారి లేకుండా పోతుందని, కనీసం అంబులెన్స్ వెళ్లేందుకైన దారి వదిలి ప్రహరీ గోడ నిర్మించేలా చూడాలని ఆయన కోరారు. గతంలో ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎంపీ దృష్టికి తీసుకెళ్లామని, దాంతో ఆ సమస్యకు తాత్కాలికంగా పరిష్కరించబడిందని ఆయన వివరించారు. రైల్వే శాఖ ప్రహరీ గోడ నిర్మిస్తే సుమారు 40 మంది ఇండ్లకు దారి లేకుండా పోతుందని, గతంలో రైల్వే శాఖలో పనులు చేసి రిటైర్‌మెంట్ అయిన వారు ఇక్కడే ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని వారందరు రహదారి లేకుంటే నానా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ఆయన గుర్తు చేశారు. రైల్వే ఉన్నతాధికారులకు ఈ సమస్య తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే నేడు కాలనీలోని ఆయా ఇండ్ల బాధితులు అందరు కలిసి రైల్వే సహాల సభ్యుడికి మెమోరాండం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన రైల్వే సలహా మండలి సభ్యుడు డాక్టర్ కొండ చంద్రశేఖర్‌గౌడ్ ఈ సమస్యను తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు డాక్టర్ రాంచంద్రయ్య, సాయిబాబ, కుమార్, చింత కొండపల్లి నర్సింలు, నజీర్, పాష, హరిబాబు, విజయ, కమలమ్మ, సుశీల, సాలమ్మ, ఉమాపతిరావు, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ డిపార్ట్‌మెంట్ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలి

- కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్


పోస్టల్ డిపార్ట్‌మెంట్ సేవలను సద్వినియోగం చేసుకుంటున్న కాలనీ వాసులు, తదితరులు.

**షాద్‌నగర్, జూలై 28, (ప్రభాతవార్త) :** ఇండియన్ పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో వివిధ సేవలను అందిస్తున్నారని, ముఖ్యంగా యాక్సిడెంటల్ గ్రూప్ ఇన్సూరెన్స్ లాంటి సేవలు ప్రజలు వినియోగించుకోవాని కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్ సూచించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని 25వ వారునడ పరిధిలోని కుంట బడిలో స్థానిక కౌన్సిలర్ మాదురి నందకిషోర్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో యాక్సిడెంటల్ గ్రూప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్, యువ నాయకుడు నందకిషోర్‌లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు మాట్లాడుతూ... పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కింద కేవలం 396 రూపాయలకే పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ అందజేయడం జరుగుతుందని ఇలాంటి పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పోస్టల్ అందించే సేవలు ఎన్నో ఉన్నాయని, వాటి గురించి ప్రజలకు తెలియజేయాల్సి న బాధ్యత మనందరి పై ఉందని, పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆయన అన్నారు. నేడు వార్డులో ఏర్పాటు చేసిన కేంద్రం ద్వార కాలనీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ సబ్ డివిజన్ ఇన్స్‌స్పెక్టర్ జుబేర్, కాలనీ వాసులు జగన్, నక్కల శ్రీనివాస్, ప్రసాద్, ప్రభు, శివాజీ నాయక్, ఆంజనేయులు, నాగరాజు, రాజు, సుషీల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గమధ్యంలో అడ్డగించి వ్యక్తిపై దాడి

**బషీరాబాద్,జూలై 28,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ వాటర్ లైనెమెన్ గా విధులు నిర్వహిస్తున్న జావిద్ హైమత్ పై ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనలో జావిద్ హైమత్ కుడి చేతికి,కుడి కాలుకు తీవ్ర గాయాలు కావటంతో బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.బషీరాబాద్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.ఎక్మాయి గ్రామ సర్పంచ్ నారాయణ సంతకం కోసం తన ఇంటికి వెళ్లిన వాటర్ లైన్‌మెన్ పై ఎక్మాయి గ్రామానికి చెందిన కొంతమంది లైన్‌మెన్ దగ్గరకు వచ్చి ఇక్కడ ఎందుకు నిలబడ్డావు అంటూ అతడితో వాగ్వదం పెట్టుకోవటంతో అక్కడి నుండి తిరిగి బషీరాబాద్ వెళ్తుండగా తనును వెంబడించి మార్గమద్యలో ఆపి కర్రతో దాడి చేయటంతో గాయాల పాలైన వాటర్ లైన్‌మెన్ ఫిర్యాదు మేరకు బోయిని నాగప్ప,అద్దం శీను లపై కేసు నమోదు చేసి దార్యప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## కన్యకపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు


అమ్మవారికి వాయినాలు సమర్పిస్తున్న భక్తులు

**ఆమనగల్లు, జూలై28, ప్రభాతవార్త:**
శ్రావణ అధిక మాసం పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో భక్తులు వాసవిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితా సహస్రనామ జపంతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. అమ్మవారికి వాయినాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు ఆధ్వర్యంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్దల మధ్య అమ్మవారికి వాయినాలు సమర్పించారు. ప్రత్యేక పూజలకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొన్నది.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

-సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సుంకిరెడ్డి

**కడ్తాల్,జులై 28 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం టాక్‌రాజ్‌గూడ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జగన్ నాయక్ అతని కుమారుడు అఖిల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని తమవంతు సహాయంగా 1లక్ష రూపాయల చెక్కును జగన్‌నాయక్ భార్య నీల, కూతురికి అందజేశారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొలుసు కృష్ణయ్య, రేక్యతండాలో సభావత్ కృష్ణ, పూలశంకర్ తల్లి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమం లో సర్పంచ్ హరిచంద్, పార్టీ మండల అధ్యక్షులు బిచ్యనాయక్, డిసిసి కార్యదర్శి బిక్యానాయక్, రేవంత్ మిత్రమండలి సభ్యుడు వార్డు మెంబర్ పాత్లవత్ శ్రీను, రాములు, వార్డు మెంబర్లు పాండు, కొట్యాకృష్ణ పాల్గొన్నారు.

## 30న నిర్వహించే ఉద్యోగ మెళాను సద్వినియోగం చేసువాలి

-ఆసక్తిగల అభ్యర్థులు ధృవప్రత్రాలతో హాజరు కావాలి
-తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ అధికారి అనిల్‌కుమార్

**చేవెళ్ల, జూలై 28, ప్రభాతవార్త**
ఈ నెల 30న ఆదివారం ఉదయం 9.30 గంటలకు చేవెళ్ల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించే ఉద్యోగ మెళాను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ అధికారి అనిల్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధిని కల్పించేందుకు ఉద్యోగ మెళాలను నిర్వహిస్తున్నామని, అర్హత గల అభ్యర్దులు హజరు కావాలని సూచించారు. నగరంలోని 20కిపైగా ప్రముఖ కంపనీలల్లో సుమారు 1000 ఖాళీలను భర్తి చేస్తామన్నారు.ప్రతిభ గల అభ్యర్దులకు వెంటనే ఉద్యోగ నియామక ఉత్తుర్వులను అదజేస్తామన్నారు. మహేంద్రా ఫైనాన్స్,టాటా, ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్, పోకర్ణ ఇంజనీర్,మెడ్‌ప్లస్,డిల్లివేరి,అపోలో,బిపిఓ తదితర కంపనీల్లో ఖాళీలను భర్తి చేసేందుకు ఇంటర్వ్యూలు తీసుకుంటున్నామన్నారు. జాబ్‌మెళాను సద్వినియోగం చేసుకుని ఉద్యోగంను సంపాదించుకోవాలన్నారు. అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలను అందజేస్తున్నామన్నారు. జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌ను ప్రారంబించి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు చేయూత నిస్తుందన్నారు.మరింత సమాచారం కోసం ఫోన్ నంబర్ 8688519317ను సంప్రదించాలని కోరారు.

## అధైర్య పడోద్దు అండగా మేమున్నాము

- బీఆర్ఎస్ యువ నాయకులు మురళీయాదవ్


ఇండ్లు కోల్పోయిన బాధితులకు నిత్యావసర సరులు, నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీయాదవ్, తదితరులు.

**షాద్‌నగర్, జూలై 28, (ప్రభాతవార్త) :**
తుఫాన్ వర్షానికి ఇండ్లు కూలిపోయిన వారు అధైర్య పడొద్దని బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు ఎల్గన మోని మురళీ కృష్ణయాదవ్ బాధితులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మండల పరిధిలోని ఆయోద్యపూర్ తాండ, పుల్లప్పతాండ పులుసుమామిడి, చిన్నఎల్కిచర్ల, పర్వతాపూర్, కొందుర్గు గ్రామాలల్లో ఇండ్లు కూలిపోయిన ఇండ్లను పూర్తిగా పరిశీలించి బాధితులను పరామర్శించి వారికి నిత్యవసర వస్తువల కిట్టుతో పాటు ఆర్థిక సహాయం అందించారు. అధైర్య పడొద్దని ఇల్లు నిర్మాణం కోసం అర్హులైన వారందిరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేస్తామని స్థానిక నాయకులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దర్గా రాంచందర్, రెడ్డి నర్సింలు, బలవంత్‌రెడ్డి, జనార్ధన్‌గౌడ్, అంచరాజు, గోపాల్‌నాయక్, జగదీశ్వర్‌గౌడ్, కారుకొండ యాదగిరి, అన్నారం రవీందర్‌గౌడ్, సచిన్, ప్రభాకర్, సున్నాల శ్రీను, రత్నయ్య, దయ్యాల శేఖర్, శంకర్‌గౌడ్, రాజా రామేశ్వర్‌రెడ్డి, రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1న చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

-ఎబివిపి గ్రేటర్ హైదరబాద్ జాయింట్ సెక్రెటరి సంజీవరెడ్డి


మాట్లాడుతున్న ఎబివిపి గ్రేటర్ హైదరబాద్ జాయింట్ సెక్రెటరి వంగా సంజీవరెడ్డి

**ఇబ్రహీంపట్నం, జులై 28, ప్రభాతవార్త:**
ఆగస్టు 1న చలో హైదరాబాద్ “కదన భేరి” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎబివిపి గ్రేటర్ హైదరబాద్ జాయింట్ సెక్రెటరి వంగా సంజీవరెడ్డి ఎబివిపి నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో ఎబివిని నాయకులతో కలిసి శుక్రవారం గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ...రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ధ్వంసం చేస్తూ.. కోనసాగిస్తున్న కెసిఆర్ పాలనను అంతమొందించడానికి ఆగస్టు 1న సికింద్రబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఎబివిపి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో “కదన భేరి” కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొసం 1200వందల మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకుంటే కేవలం కల్వకుంట్ల కుటుంబం లాభం పొందలుందని దుయ్యబట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.5300కోట్ల స్కాలర్ షిప్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చెశారు.కార్యక్రమంలో ఎబివిపి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పయ్యాం శెట్టి జగదీశ్,ఎస్ఎఫ్‌డి కన్వీనర్ సందీప్,వినయ్,విగ్నేష్, విక్రమ్, ఆంజనేయిలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**తలకొండపల్లి జూలై28,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన వడ్డే శాంతమ్మ గతవారం రోజుల కిందట మరణించింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆచారి పిలుపుమేరకు జిల్లా బిజెపి కార్యదర్శి శానమోని పాండు ముదిరాజ్ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు బండి శాంతకుమారి,బండి యాదయ్య,రమేష్ మల్లేష్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.


సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


ఆమనగల్లులో జైపాల్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

# అలుపెరుగని రాజకీయ యోధుడు సూదిని జైపాల్‌రెడ్డి

### మాడ్గుల మండలంలో..

**మాడ్గుల, జులై 28, ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన గొప్ప వ్యక్తి అని, ఎంతో మంది రాజకీయ నాయకులకు రాజకీయ గురువు సూదిని జైపాల్‌రెడ్డి అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. శుక్రవారం కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి 4వ వర్థంతి వేడుకలను పురస్కరించుకొని మాడ్గుల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర మేధావి, రాజకీయ దురంధురుడు, ఆధునిక చాణుక్యుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, నడిచే గ్రంథాలయమని స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అని వారు కొనియాడారు. కార్యక్రమంలో సూదిని రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భట్టు కిషన్‌రెడ్డి, బొజ్జ మోహన్‌రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, సూదిని కొండల్‌రెడ్డి, యాదయ్యగౌడ్, మల్రెడ్డి, జగన్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఓం ప్రకాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు యాదయ్యగౌడ్, కొప్పుల వెంకటయ్యగౌడ్, లక్యానాయక్, నరసింహ తదితరులు ఉన్నారు.

### కడ్తాల్ మండలంలో..

**కడ్తాల్,జులై 28 ప్రభాతవార్త :** జన హృదయనేత మాజీ ఉత్తమ కేంద్రమంత్రివర్యులు కీ॥శే॥ సూదిని జైపాల్‌రెడ్డి వర్థంతి సందర్భంగా కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ పట్టణంలో జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విలువల వైతాళికుడు,అజాత శత్రువని కొనియాడారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, ఎంపిటిసి అద్దాల రాములు, గురిగళ్ల లక్ష్మయ్య, జైపాల్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, కర్ణాకర్‌గౌడ్, యాదయ్య, సత్యంయాదవ్, క్యామశేఖర్, జంగయ్య, కృష్ణ, శ్రీను, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శాబ్బుద్దిన్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు భానుకిరణ్, జిల్లా నాయకులు క్యామరాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్,ఇమ్రాన్ బాబా, టిల్లు ప్రవీణ్, రవి, లింగం, భరత్ యాదవ్, రమేష్, వెంకటేష్, పాత్లావత్ శ్రీను, కర్ణాకర్, వంశి, బాలకృష్ణ, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

### ఆమనగల్లు మండలంలో..

**ఆమనగల్లు, జూలై28, ప్రభాతవార్త:** కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్‌రెడ్డి దేశానికీ చేసిన సేవలు ఆదర్శనీయమని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారు. శుక్రవారం జైపాల్‌రెడ్డి వర్దంతి సంధర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు సూదినికి ఘనంగా నివాళులు అర్పించారు. రాజీవ్ చౌరస్తాలో జైపాల్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఏ ఖలీల్, మంగ్లీ రాములు, వస్పుల మానయ్య, కృష్ణానాయక్, వస్పుల శ్రీశైలం, రాఘవేందర్, ఎంఏ హలీమ్, ఖాదర్, ఖరీమ్, రాజశేఖర్, వస్పుల శ్రీకాంత్, ఎండీ ఫరీద్, శ్రీధర్, కానుగుల దశరథం, కిషన్, హరిలాల్, సుదర్శన్, నవీన్, మహేశ్ తదితరులు ఉన్నారు.

